


'ఆదర్శమనేది ఆచరించి చూపాలనీ......"

"ఆదర్శవంతమైన జీవితమే ఆనందనిలయమనీ......".

"అలసట అనేది ఎరుగక అహర్నిశలూ శ్రమించి..."

"తన ఇంటినే కాదు... తన పరిసరాలనే అమృతమయం చేయగలిగిన... చేసిన......"

"ఓ మహామనిషీ... అపుడే... ఎందుకంత త్వరగా నిష్క్రమించారు?"

"లోకమంతా తనకు తెలుసుననే భావనతో... నిండుగా మీ నీడలో మసలుతూ... ఏమి తెలియని పసిపాపలాంటి మీ ఇల్లాలిని..."

"అరచేతిలోని నిమ్మపండ్లలా... నసివాడకుండా... కష్టమంటే తెలియని... మీ ముద్దు బిడ్డల్ని..."

"తాతయ్యని తలుచుకోగానే... పాలబుగ్గల్లో మెరిసే ఆ మెరుపుని..."

"తాతయ్య రూపమే తన "కనుపాప" అనిపించే ఆ కళ్ళల్లోని వెలుగుని..."

"తన భర్తకి తండ్రి కాబట్టి తప్పనిసరిగా "మామయ్యా" అని పిలిచినా..."

"తన మనసులోని మాటను తను చెప్పకనే తెలుసుకుని... ఆ కోరికను అపురూపంగా తీర్చి... తండ్రినే మరపించిన ఆ కోడల్ని..."

"తన అనుభవమంత వయసులేని మమ్మల్ని తనకంటే పెద్దగా భావిస్తూ... ప్రతిక్షణం మీ నలపోకోరుతూ... కష్టాలకడలిలో ఈదుతూ... రక్తం తసేను మీ నీడలో సేదతీరాలని ఆశపడే మల్బులు మామయ్యని..."

"మీ చేయి పడితే చాలు... తొంబది ఏండ్ల ముసలమ్మ కూడా... లేచి తిరుగాడుతుందనే... పిచ్చి ఆశతో... మీ వైద్యం కోసం అరుగులుచూస్తూ వచ్చే... మారుమూల గ్రామాలలోని అశేష ప్రజానీకాన్ని..."

"కల్లని గారు... దేముడు... పదికాలాలు చల్లగా బ్రతకాలని మనసారిగా దీవించే పేద ప్రజలని......"

"అందర్ని అనాధలనుచేసి... అన్నింటిని వదలి" ఓ మహామనిషీ... ఏ దూరతీరాలకు... ఎగిరి పోయారు?"

"ఎప్పటికైనా... భాగీ! నీ బాధ ఏమిటమ్మా! అని అనకపోతారా! నా వేదన మీతో చెప్పుకోలేకపోతానా? అనే ఆశను దురాశను చేసి... చివరిసారిగా... మీ గంభీర మధురమైన మాటలు వినలేని దురదృష్టవంతు రాలిగా చేసిన... ఓ చైతన్యమూర్తీ..."

"ఎక్కడున్నా... మమ్మల్ని చల్లగా దీవిస్తారనే... ఆశతో... "

"అశ్రుతర్పణతో"
మీ భాగి

"అర్థాంతరంగా... అశేషాభిమానుల్ని... అనాధలను చేసి... దుఃఖ సముద్రంలో ముంచి... 19.6.90న స్వర్గస్థులైన కీర్తిశేషులు శ్రీ "ఆర్.ని. యస్. కన్నన్ గార్కి".

# నేటి సినిమా (మినీకథ)




"తాతయ్యా సినిమాకు వెళ్దాంపద" అన్న నా మనవడి పోరు నెల రోజులు గుండా పడలేక ఓ సినిమాకు వెళ్ళడం; హాలులో ప్రవేశించగానే హాలువద్ద బ్లాకులో టికెట్లు పల్లిగ్గా అమ్మడం (5 రూ. 10 రూ.లకు) ఇదేమిటి హాలులోకి వెళ్ళి చూస్తే ఒక్కరులేరు' బయట హౌస్ ఫుల్. కాలం మారింది. హాలులో లైట్లారిపోగానే ఇంగ్లీష్ సెక్స్ మ్యూజిక్ ఆరంభమైంది. "ఇదేమిటిరా! వినాయకుడి పాట ముందుగా వేసి రెండు దేవుడి పాటలు వెయ్యటం మానేసారా ఏమిటి" అడిగాను నా మనవడ్ని. "లేదు తాతయ్యా అది మీకాలంలో ఇది మా మోడ్రన్ కాలం గదా" అన్నాడు మనవడు. ట్రైల్ రీలు రాబోయే ఇంగ్లీష్ సెక్స్ సినిమాల 1 రీలు వేసాడు. అదే మా కాలంలో అనగా 1950 65 ప్రాంతంలో దేశ పరిస్థితి, దేశనాయకులు స్వతంత్ర్య పోరాటంలో పడ్డ కష్టాలు అది ఇది 1 రీలుగా ప్రభుత్వ ఆమోదంతో తప్పనిసరిగా చూపేవారు. ఇవి ఇపుడేవి ఇంక కొన్నేళ్ళకు గాంధీ, నెహ్రూలను కుర్రాళ్ళు గుర్తు పట్టలేరేమో! అనిపిస్తుంది. సినిమా మొదలైంది. హీరోయిన్ ఈత బట్టలతో అన్ని అవయవాలు కన్పించేటట్టుగా లేత బట్టల్లో హీరో ముందు పాడుతూ 5 నిముషాలు గెంతుతూ పాట. హోర్నీ ఎంత మారిపోయింది కాలం. మా కాలంలో హీరోయిన్ పైట కూడా తొలిగేది కాదే. హీరో అసలు తాకినాడే! కాని ఇప్పుడో హీరోయిన్ క్లబు డాన్సర్ మరియు అన్ని రూపాలు గుప్పిస్తుంది. నాటి విప్ర నారాయణ సినిమా నేడు తీసి ఉంటే హీరోయిన్ నగ్నంగా హీరో ముందు నిలబడి కవ్వించినట్లుగా పాట పెట్టి ఉండేవారే! సినిమా అయిపోయింది" అదేమిట్రా సినిమా అయిపోయిన తర్వాత జనగణమన జాతీయగీతం వెయ్యరేమిటి అడిగాను నా మనవడ్ని. "లేదు ఎప్పుడో మానేసారు. అయినా ఎవడు వింటారు! నిజమే! క్యూలో కొత్త సినిమాల కోసం గంటల తరబడి నిలబడి పడిగాపులు పడడాన్కి, శుభం అయ్యేంత వరకు నిలబడడాన్కి ఓపిక, తీరు బడి [illegible] ంది! అనుకున్నాను. మనసులో ఇక జన్మలో సినిమా వద్దురా బాబు అనుకున్నాడే.!

— యల్. వెంకటేశ్వరరావు